


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

మంగళవారం మే 14,2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువువైశాఖ మాసం - శుక్ల పక్షంతిథి: సప్తమితె4.20 వరకువారం: మంగళవారం (భౌమ వాసర) నక్షత్రం: పుష్యమి మ.3.07 వరకుయోగం: గండ ఉ7.22 వరకు కరణం: గరిజి మ.3.34 వరకు తదుపరి వనిజ తె4.20వరకువర్జ్యం:తె.3.08.-4.53 దుర్ముహూర్తము:ఉ8.49 - 9.26మరల రా.10.30 - 11.42అమృతకాలం:ఉ11.15 - 12.54రాహుకాలం:మ.3.00 - 4.30 యమగండ/కేతుకాలం:ఉ09.00 - 10.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 216 వైఎస్ఆర్/కడప మంగళవారం,14 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 216 YSR/KADAPA Tuesday, 14 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## రౌడీయిజం, గూండాయిజంతో రెచ్చిపోతే ఊరుకునేది లేదు:

### చంద్రబాబు



ఉండవల్లి: మే 13. (తరణం బ్యూరో)తెదేపా అధినేత చంద్రబాబు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉండవల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి సతీమణి భువనేశ్వరితో కలిసి చేరుకొని ఓటు వేశారు.తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి అదే పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. ఉండవల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. ఓటు వేసేందుకు జనం చూపిస్తున్న చొరవ మరువలేనిదన్నారు. ఈ ఎన్నికలు చాలా ప్రత్యేకమైనవని తెలిపారు. భవిష్యత్తును తీర్చిదిద్దేవి ఈ ఎన్నికలే అని ప్రజలు గుర్తించారన్నారు.''ఓటు మీ జీవితాన్ని మారుస్తుంది. భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేస్తుంది. విదేశాలతో పాటు, ఇతర రాష్ట్రాల్లోని తెలుగు వారు కూడా ఓటు వేసేందుకు వస్తున్నారు. పల్నాడు, అన్నమయ్య జిల్లాల్లో దాడులపై ఈసీకి ఫిర్యాదు చేశాం. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తే మా కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు. రౌడీయిజం, గూండాయిజంతో రెచ్చిపోతే ఊరుకునేది లేదు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు, ఈసీ బాధ్యత తీసుకోవాలి” అని చంద్రబాబు తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి



కోడంగల్: మే 13. (తరణం బ్యూరో)సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు కొడంగల్‌లోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు.నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ బస్సులో వెళ్లి ఓటు వేశారు. ములుగు జిల్లా జగ్గన్నపేటలో మంత్రి సీతక్క, ఖమ్మం జిల్లా మధిరలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గొల్లగూడెంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కల్లూరు మండలం నారాయణపురంలో మంత్రి పొంగులేటి, సూర్యాపేట జిల్లా కోదాడలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఓటు వేశారు.

## గురుద్వారలో మోదీ సేవ.. భక్తులకు స్వయంగా వడ్డించిన ప్రధాని



పట్నా: మే 13 (తరణం బ్యూరో)ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం బిహార్ లో పర్యటిస్తున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర రాజధానిలోని తఖత్ శ్రీ హరిమందిర్ జీ పట్నా సాహిబ్‌ను దర్శించుకున్నారు.గురుద్వార లో కొంతసేపు సేవ చేశారు. రోటీలు తయారుచేసి.. గరిట తిప్పారు. అనంతరం భక్తులకు స్వయంగా లంగర్ వడ్డించారు.ఆదివారం బిహార్ చేరుకున్న ప్రధాని నిన్న రాత్రి పట్నాలో భారీ రోడ్ షో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రంలో రోడ్ షో నిర్వహించిన తొలి ప్రధానమంత్రి ఈయనే కావడం విశేషం. నేడు కూడా పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. హాజీపుర్, ముజఫర్‌పుర్, సరణ్ జిల్లాల్లో ఎన్డీయే అభ్యర్థుల తరఫున ప్రచారం చేసి ప్రసంగించనున్నారు.ఇక, వారణాసి నుంచి పోటీ చేస్తున్న ప్రధాని మంగళవారం నామినేషన్ వేయనున్నారు. ఈ నియోజకవర్గానికి చివరివిడతలో భాగంగా జూన్ 1వ తేదీన పోలింగ్ జరగనుంది

## దాడులపై ఈసీ చర్యలు తీసుకోవాలి:

### వైఎస్ షర్మిల



అమరావతి: మే 13. (తరణం బ్యూరో)ఓటు అనేది పని కాదు, మన బాధ్యత అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల అన్నారు. వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలో ఓటు వేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు.ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. కడప పార్లమెంటు పరిధిలో జరుగుతున్న దాడులపై ఈసీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క పార్టీ వైపు ఈసీ పక్షపాత నిర్ణయం తీసుకోకూడదన్నారు. ఈవీఎంలు ధ్వంసం చేసిన వైకాపా అభ్యర్థిని బహిష్కరించాలని కోరారు.అలాగే ఈ రోజు ఆమె తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టి, తన తండ్రి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని గుర్తుచేసుకున్నారు. ''రాష్ట్ర భవితను మార్చే ఎన్నికల పండగ వేళ, మా తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన కడప నియోజకవర్గం నుంచి పోటీ చేయటం ఒక అపురూపమైన అనుభూతి. ఆయనను మనస్ఫూర్తిగా స్మరించుకుంటూ అమ్మానాన్న ఆశీస్సులు, దేవుడి దీవెన, ప్రజల ఆశీర్వాదం నాకున్నాయని నమ్ముతున్నాను” అంటూ తండ్రితో దిగిన చిత్రాన్ని షేర్ చేశారు. సార్వత్రిక ఎన్నికల సమరంలో భాగంగా ఏపీలోని మొత్తం 175 శాసనసభ, 25 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగుతోంది.

## ఇజ్రాయెల్‌కు అనూహ్య ప్రతిఘటన

జెరూసలెం: మే 13. (తరణం బ్యూరో)ఈజిప్టు- దక్షిణ గాజా సరిహద్దుల్లోని రఫా నగరంపై దాడి చేస్తే హమాస్ అంతమవుతుందని భావిస్తున్న ఇజ్రాయెల్‌కు అనూహ్య పరిణామాలు ఎదురవుతున్నాయి.ఉత్తర, మధ్య గాజాలో మళ్లీ హమాస్ క్రియాశీలమైంది. భూతల దాడుల్లో భాగంగా ఈ ప్రాంతంలో హమాస్‌ను ఏరివేశామని భావిస్తున్న ఇజ్రాయెల్‌కు ఈ తాజా పరిణామం కలవరపరిచే అంశమే. శనివారం నుంచి ఉత్తర గాజాలో ఇజ్రాయెల్ రక్షణ దళాలను (ఐడీఎఫ్) హమాస్ మిలిటెంట్లు ప్రతిఘటించడం ప్రారంభించారు. దీంతో కేవలం రఫాకే పరిమితమైన ఇజ్రాయెల్ ఇప్పుడు మళ్లీ గాజావ్యాప్తంగా గగనతల దాడులను ప్రారంభించింది. ఆదివారం గాజా సిటీ తూర్పు ప్రాంతంలోని జబాలియా శరణార్థి శిబిరం లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించింది. రఫాలోనూ హమాస్ మిలిటెంట్లను ఏరివేసే ఆపరేషన్ కొనసాగించింది. మధ్య రఫాలో హమాస్ కీలక నేతలు తలదాచుకున్నారని భావిస్తున్న ఇజ్రాయెల్, ఆ ప్రాంతం నుంచి తరలివెళ్లాల్సిందిగా అక్కడి పాలస్తీనా పౌరులను కరపత్రాల ద్వారా పదే పదే హెచ్చరిస్తోంది. దాదాపు 3 లక్షల మంది ఇప్పటికే ఖాన్ యూనస్, అల్ మవాసీ ప్రాంతాలవైపునకు వెళ్లారు. అయితే ఆ ప్రాంతాల్లో ఇప్పటికే శరణార్థులు కిక్కిరిసి



ఉన్నారని.. కొత్తగా వచ్చేవారికి చోటు దొరకని పరిస్థితి ఉందని ఐక్యరాజ్యసమితి సంస్థలు, ఇతర సహాయక సంస్థలు పేర్కొంటున్నాయి.

## హమాస్ మద్దతుదారుల బృందంలోకి బైడెన్'... ఆయుధ సరఫరా నిలిపివేతపై తీవ్ర వ్యతిరేకత

ఇంటర్నెట్‌డెస్క్: మే 13. (తరణం బ్యూరో)కొన్ని రకాల ఆయుధాలను ఇజ్రాయెల్‌కు పంపించకుండా నిలిపేయాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తీసుకొన్న నిర్ణయంపై విపక్షం నుంచే కాకుండా..స్వపక్షంలో కూడా తీవ్ర వ్యతిరేకత వస్తోంది. హమాస్ మద్దతుదారుగా మారారనే ఆరోపణలను సైతం ఆయన ఎదుర్కొంటున్నారు. అమెరికా-ఇజ్రాయెల్ సంబంధాలను ఈ నిర్ణయం తీవ్రంగా దెబ్బతీస్తుందని డెమొక్రాట్, రిపబ్లికన్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.ఇజ్రాయెల్‌కు గత వారం 2000 పౌండ్ల బరువైన 1800, 500 పౌండ్ల బరువైన 1700 బాంబుల సరఫరాను అమెరికా నిలిపివేసింది. ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అధ్యక్షుడు జోబైడెన్ దీనిని ధ్రువీకరించారు. గాజాలోని రఫాపై ఇజ్రాయెల్ దాడులను కొనసాగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వెల్లడించారు. దీనిని రిపబ్లికన్లు, డెమొక్రాట్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం స్పందిస్తూ ''అమెరికా-ఇజ్రాయెల్ సంబంధాల్లో బైడెన్ నిర్ణయం అత్యంత దారుణమైంది. ఆయుధ సరఫరాను కొనసాగిస్తూ.. ఇజ్రాయెల్‌కు అండగా ఉండాలి” అని పేర్కొన్నారు. అదే పార్టీకి చెందిన మరో సెనెటర్ రిక్‌స్కాట్ స్పందిస్తూ.. ''అమెరికా నుంచి బైడెన్ ఇజ్రాయెల్‌కు ఓ భయంకరమైన సందేశం ఇచ్చారు. దురదృష్టవశాత్తూ ఆయన కూడా హమాస్ మద్దతు బృందంలో చేరిపోయారు” అని ఫాక్స్ న్యూస్ వద్ద వ్యాఖ్యానించారు.డెమొక్రటిక్ పార్టీకి



చెందిన 26 మంది ప్రతినిధులు జోబైడెన్‌కు ఓ లేఖ రాశారు. ''ఆయుధ సరఫరా నిలిపి హమాస్, ఇరాన్ మద్దతున్న బృందాలకు బైడెన్ నిర్ణయం ఓ సందేశం పంపింది. దీనిపై మేం ఆందోళనగా ఉన్నాం” అని ఆ లేఖలో పేర్కొన్నారు

## ఓటు హక్కు వినియోగించుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ,భారతి



కడప మే 13 (తరణం బ్యూరో)రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , భారతి ఉదయం పులివెందులలోని భాకరాపురం 138/129 పోలింగ్ కేంద్రంలో తమ అమూల్యమైన ఓటును హక్కును వినియోగించుకున్నారు .

## సార్వత్రిక ఎన్నికల ఎర్రగుంట్ల పట్టణ జిల్లా పరిషత్ పాఠశాల పోలింగ్ కేంద్రం పరిశీలనజిల్లా




### జిల్లాఎస్. పి.సిద్ధార్థ కౌశల్

కడప మే 13 (తరణం క్రైమ్ రిపోర్టర్)సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎర్రగుంట్ల పట్టణంలోని జెడ్పి ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం లో పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు, క్యూ లైన్ పరిశీలించి సజావుగా, పారదర్శకంగా జరిగేలా విధులు నిర్వర్తించాలని సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎటువంటి ఘటనకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు.

## మైదుకూరు నియోజకవర్గం గురువలూరు పోలింగ్ కేంద్రం పరిశీలన

### జిల్లాఎస్. పి.సిద్ధార్థ కౌశల్



కడప మే 13 (తరణం క్రైమ్ రిపోర్టర్) మైదుకూరు నియోజవర్గ చాపాడు మండలం చిన్న గురవలూరులో టి.డి.పి ఏజెంట్ల పై దాడి జరిగిన జెడ్పి హై స్కూల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఏజెంట్ల పై దాడి పై కఠిన చర్యలుతీసుకున్నాం...మైదుకూరు ఎమ్మెల్యే, అనుచరుల పై హత్యాయత్నం, ఎస్.సి, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేయడం జరిగింది..ఎవరైనా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ హెచ్చరిక..

## వైసీపీ విజయం తధ్యం

### వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి




సిద్ధవటం మే 13(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) జరుగుతున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయకేతనం ఎగురవేస్తుందని వైసీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి అన్నారు భాకరాపేటలో తన నివాస గృహంలో అమె విలేకరుల తో మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్లే ఈ ఎన్నికలలో ఓటర్లు వైసిపి ప్రభుత్వానికి పట్టం కడుతున్నారని తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతున్నారని ఆమె జోష్యం చెప్పారు.అలాగే ఎంపీగా మిథున్ రెడ్డి,ఎమ్మెల్యేగా ఆకేపాటి అమర్నాథరెడ్డిలుఅత్యధిక మెజార్టీతో గెలుస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.కూటమి ఎన్ని ఎత్తులు వేసినా వచ్చేది ప్రభుత్వమేనని ఆమె తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని పూజలు

### ఏకుల రాజేశ్వరి రెడ్డి ఆధ్వర్యంలో రాజా శ్యామల హోమం



సిద్దవటం మే 13(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి బాకరాపేటలోని తన నివాస గృహంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు బ్రహ్మశ్రీ నిడికంటి సురేష్ బాబు శర్మ,మదు శర్మల ఆధ్వర్యంలో రాజాశ్యామల చండీనవావరణ సహిత హోమం,త్రయాహ్నిక దీక్షపూజలునిర్వహించారు.ఈపూజలో వైసీపీ మండల ఇన్చార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి,రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ రెడ్డి తనయుడు అకేపాటి సాయి భరత్ రెడ్డి లు పాల్గొని పూజలు చేశారు.ఈ సందర్భంగా ఏకుల రాజేశ్వరి రెడ్డి మాట్లాడుతూ,వైయస్ జగన్మోహన్ రెడ్డి జరగనున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని,రాజంపేట ఎమ్మెల్యేగా ఆకేపాటి అమర్నాథరెడ్డి,ఎంపిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలు అఖండ విజయం సాధించాలని తన నివాస గృహంలో మూడు రోజుల పాటు పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వం 175 స్థానాలకు 175 స్థానాలు క్లైవసం చేసుకుంటామని తెలిపారు.ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా వచ్చేది ప్రభుత్వమేనని జోష్యం పలికారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్ నాగం మురళి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## చాగణం,మర్లపూడి గ్రామాలలో వైసిపి, టిడిపి మధ్య ఘర్షణ

### సైదాపురం లో బందోబస్తు కొరత..





నెల్లూరు మే 13(తరణం బ్యూరో) సైదాపురం మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పలు చోట్ల ఈవీఎంలుమొరాయించాయి.దీంతో పోలింగ్ కొంతఆలస్యమైంది.చాగణం,మర్లపూడి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద వైకాపా,టిడిపి వర్గీయుల మద్య ఘర్షణ చోటు చేసుకుంది.పోలీసు బందోబస్తు సరిపడా లేకపోవడంతో ఈ పరిస్దితి నెలకొంది.వెంకటగిరి నియోజక వర్గంలోని సైదాపురం మండలంలో చెదురుమదురు సంఘటనలు మినహా..పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.పలు కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిపడా లేకపోవడంతో పరిస్దితిని చక్కదిద్దే పరిస్థితి లేకపోయింది..సోమవారం ఉదయం ఏడు గంటల నుండే ఓటర్లు కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.మండలంలోని చాగణంలో ఏర్పాటు చేసిన 106 పోలింగ్ కేంద్రం వద్ద ఈవీఎం మొరాయించడంతో కొద్దిసేపు ఓటింగ్ కు అంతరాయం కలిగింది.దీంతో ఓటర్లు గంటల తరబడి నిరీక్షించారు.వృద్దులు,దివ్యాంగులకు అవస్దలు తప్పలేదు.మిగతా చోట్ల ఓటర్లు బారులు తీరినా...పోలింగ్ మందకొడిగా సాగింది.కొంత సమయం తరువాత పోలింగ్ నిరంతరాయంగా జరిగింది.మర్లపూడి,చాగణం గ్రామాల పోలింగ్ కేంద్రాలవద్ద వైకాపా,టిడిపి నాయకులు,కార్యకర్తలు బాహాబాహీ తలపడ్డారు.ఆ కేంద్రాల్లో ఘర్షణలు చోటుచేసుకోవడంతో ఓటర్లు ఆందోళనకు గురయ్యారు.ఇంటిలిజెన్సీ నివేదికల ప్రకారం సమస్యాత్మక గ్రామాల్లో బందోబస్తు పెంచాలని సూచించినా...తగినంత మంది పోలీసులను ఏర్పాటు చేయలేదన్న విమర్శలున్నాయి.మిగతా చోట్ల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

## లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లె పోలింగ్ కేంద్ర వద్ద తీవ్ర ఉధృత పరిస్థితులు..

### తెలుగుదేశం వర్గయులపై వైసిపి కార్యకర్తలు రాళ్లదాడి



లక్కిరెడ్డిపల్లి మే 13 తరణం విలేఖరితెలుగుదేశం వర్గీయుల వాహనాలు ధ్వంసరంగంలోకి దిగిన అడిషనల్ ఎస్పీ హైమావతి ,డిఎస్పి శ్రీధర్, స్పెషల్ పార్టీ సిబ్బంది.చౌటపల్లె పోలింగ్ బూత్ వద్దకు తన అనుచర వర్గంతో చేరుకున్న రాయచోటి తెలుగుదేశం టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.పోలింగ్ కేంద్రం వద్ద తీవ్ర గర్షణ వాతావరణ పరిస్థితులు.

## బత్యాలపై దాడి పిరికిపందల చర్య



ఒంటిమిట్ట మే 13 తరణం విలేఖరి కోడూరు నియోజవర్గం పరిధిలోని పెనగలూరు మండలం కొందూరు గ్రామానికి చెందిన పోలింగ్ బూతుల వద్ద వైసీపీ మూకలు చేస్తున్న అక్రమాలను అడ్డుకున్న రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల రాయుడు పై, ఆయన వాహనంపై దాడి చేయడం అప్రజాస్వామ్యం అని,వైసిపి దిగజారుడు రాజకీయాలకు ఒక మచ్చుతునక అని ఒంటిమిట్ట మండలం టిడిపి సీనియర్ నేత కొమర వెంకట నరసయ్య అన్నారు. ఆయన సోమవారం ఒంటిమిట్టలో మాట్లాడుతూ.ఓటమి భయంతో టిడిపి నాయకుల పై, వారి వాహనాలపై, ఏజెంట్ల పై కోడూరు నియోజవర్గ పరిధిలోని పుల్లంపేట పెనగలూరులో దాడులు జరుగుతున్న పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం వ్యవస్థల పతనానికి ఒక ఉదాహరణ మాత్రమే అన్నారు. దాడులు చేస్తున్న వైసిపి మూకలపై తక్షణం చర్యలు తీసుకొని వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సిద్ధవటం లో ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు



సిద్దవటం మే 13(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్దవటం మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి మొత్తం 18 పంచాయతీలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి ఓటర్లు క్యూలైన్ లో బారులు తీరి ఓటు వేశారు. వృద్ధులు, వికలాంగులు, చంటిబిడ్డ తల్లులు ఎండను కూడా లెక్క చేయకుండా ఓటు హక్కును వినియోగించుకున్నారు రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి తనయుడు ఆకేపాటి భరత్ రెడ్డి,వైసీపీ మండల ఇన్చార్జ్ మేడ మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర మహిళ కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డి,రాజంపేట జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ,టిడిపి నాయకులు సుగవాసి జానకిరామ్,కుప్పాల వెంకటసుబ్బయ్య ఎఐఎఫ్బి అభ్యర్థి కోటపాటి సుబ్బమ్మ లు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో పర్యటించి ఓటింగ్ శైలిని పర్యవేక్షించారు.

## షాడో పార్టీ ఏర్పాటు



ఒంటిమిట్ట మే 13 తరణం విలేఖరి రాజంపేట నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన ఒంటిమిట్టలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజంపేట నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు ఒంటిమిట్ట మండలం నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య కు ఒంటిమిట్ట పోలీసులు సోమవారం ఉదయం నుంచి షాడో పార్టీ నీ ఏర్పాటు చేశారు.

14.05_Thur-Tharanam 1-8.qxd 5/13/2024 9:16 PM Page 3



# చిల్లకూరు లో ఇరువర్గాల అభ్యర్థి మధ్య ఘర్షణ





నెల్లూరు మే 13(తరణం బ్యూరో )చిల్లకూరులోని పోలింగ్ కేంద్రం వద్ద సోమవారం మధ్యాహ్నం ఘర్షణ వాతావరణం నెలకొంది.. పోలింగ్ బూత్ లోకి వైకాపా అభ్యర్థి మేరిగ మురళి,నాయకులు వెళ్ళిన తరువాత.. ఇరుపార్టీల ఏజెంట్ల మధ్య వివాదం నెలకొంది.అక్కడున్న పోలీసులు టిడిపి వారిని బయటకు పంపడాన్ని తెలుసుకున్న టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ అక్కడికి చేరుకుని పోలీసులపై మండి పడ్డారు.ఇరువర్గాల వారు దాడులకు పాల్పడ్డారు. అనంతరం పోలీసులు వారికి సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

# తల్లి రుణం తీర్చుకోలేనిది

## ప్రతి బిడ్డకు తొలి గురువు అమ్మ
## అను అకాడమీ డైరెక్టర్ రాధ



కడప మే 13 (తరణం విలేకరి)ఎన్ని జన్మలెత్తిన కన్నతల్లి రుణం తీర్చుకోలేమని అనురాధ అకాడమీ డైరెక్టర్ సిరంగి రాధ అన్నారు. చెన్నూరు లోని మాతమ్మ ఆలయ ప్రాంగణంలో సోమవారం భజన గురువు చిన్న రాజా ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.అలయ భజన బృందం లోని తల్లులందరికి శాలువ కప్పి సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లి,తండ్రి, గురువు, దైవం అని ఏనాడో మన పెద్దలు చెప్పారన్నారు. అందరికన్నా ప్రథమ స్థానం తల్లికి ఇచ్చారని గుర్తు చేశారు. భగవద్గీత, ఖురాన్, బైబిల్ సహా అన్ని పవిత్ర గ్రంధాలు తల్లిని సన్మానించాలని చెబుతున్నాయని తెలిపారు.తల్లి ప్రేమ వెలకట్టలేనిదన్నారు. అనంతరం చిన్న రాజా మాట్లాడుతూ మాతృమూర్తుల మధ్య మదర్స్ డే వేడుకలు జరపడం తనకెంత సంతోషంగా ఉందన్నారు. ప్రతి బిడ్డకు తొలి గురువు అమ్మ అని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి తల్లులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సిరంగి నాగ రత్నమ్మ,పెంచలమ్మ, వెంకటమ్మ,సిరంగి అనుశ్రీ తదితరులు పాల్గొన్నారు

# మదనపల్లి లో ప్రశాంతం గా జరిగిన పోలింగ్.

## ఆసక్తి గా ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు.
## ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద
## క్యూ లైన్లు లో ఓటర్ల రద్దీ.
## ప్రశాంతం గా పోలింగ్
## ముగియడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు.





మదనపల్లి మే 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :2024 శాసనసభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మదనపల్లి నియోజకవర్గంలో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. చిన్నచిన్న సమస్యలు మినహా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం ఉ దయం 7 గంటల నుండే ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎండను, ఉక్క పోతను సైతం లెక్క చేయకుండా ఓటర్లు ఆసక్తిగా ముందుకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో పండుగ వాతావరణంలో ఎన్నికలు కొనసాగాయి. కొత్తగా ఓటు హక్కును పొంది తొలిసారి ఓటు హక్కును వినియోగించు కుంటున్న యువత దగ్గర నుంచి వయస్సు పై బడిన వృద్ధులు వరకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించు కున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులకు, వికలాంగులకు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు, ప్రత్యేకంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి క్యూలైన్లకు సంబంధం లేకుండా వారిని ఓటు హక్కు వినియోగించు కునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి తోపులాటలు సమస్యలు తలెత్తకుండా పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగింది. పట్టణం తో పోల్చితే గ్రామాల్లో ఓటర్లు ఓటు వేయడానికి అమితంగా ఆసక్తి కనబరిచారు. యువతి యువకులు, మహిళలు, పురుషులు, వృద్ధుల వరకు ప్రశాంత వాతావరణం లో ఓట్లు వేశారు. గ్రామాల నుంచి పట్టణాలకు వలస వచ్చి ఉద్యోగ, ఉపాధి వ్యాపార రంగాలలో కొనసాగుతున్న వారు సైతం వారి వారి స్వగ్రామాలకు తరలి వెళ్లి ఓటు హక్కు వినియోగించు కోవడం జరిగింది. కాగా మే నెలలో ఎండలు మండు తున్నప్పటికీ వాతావరణం లో మార్పులు రావడం, వర్షా బావ పరిస్థితులు నెలకొని ఉండటంతో ఎండలు ప్రభావం నుంచి కాస్త ఉపశమనం కలిగింది. ఎన్నికల సరలిని పరిశీలించేందుకు పోటీలో ఉన్న అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితులను పరిశీలించడం జరిగింది. అంతే కాకుండా వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ తమ కుటుంబ సభ్యులతో వెళ్ళి స్థానిక మునిసిపల్ ఉర్దూ హై స్కూల్ నందు ఓటు హక్కు వినియోగించు కున్నారు. అలాగే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో ఓటు హక్కు ను వినియోగించు కున్నారు. అలాగె స్వతంత్ర అభ్యర్థులు వారి వారి పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేశారు. అయితే ఈవియం లలో కొన్ని చోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తిన స్వల్ప వ్యవది లోనే వాటిని పరిష్కరించడం తో యదా విధిగా పోలింగ్ కొనసాగింది.

# అంగవైకల్యం సైతం లెక్కచేయకుండా తమ ఓటు హక్కు, వినియోగించుకున్న వృద్ధులు



కమలాపురం, మే 13(తరణం విలేఖరి)కమలాపురం నియోజ కవర్గంలో కే. అప్పాయ పల్లిలో 27, 29 ,30 పోలింగ్ స్టేషన్ లలో ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు, వికలాంగులు.తమ అంగవైకల్యాన్ని సైతం లెక్కచేయక వ్యయ ప్రయాసలకోర్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్.





కమలాపురం మే 13(తరణం విలేఖరి)కమలాపురం మండలంలో సాధారణ ఎన్నికలలో భాగంగా నిర్వహించిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది ఉదయం 6 గంటల నుంచే ఓటర్లు బారులు తీరారు కొన్నిచోట్ల ఈవీఎంలు స్లోగా నిదానంగా పనిచేసిన ఎక్కడ గాని అలాంటి ఇబ్బంది జరగలేదు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉత్త నరసింహారెడ్డి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పుత్త కృష్ణ కృష్ణ రెడ్డి మాచిరెడ్డిపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి 27వ బూతులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ప్రతి పోలింగ్ ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద తాగునీటి వసతి నీడ వసతి కల్పించారు అదేవిధంగా ఎండాకాలంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెడికల్ క్యాంపులకు నిర్వహించారు వికలాంగులు వృద్ధులకు ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద వీల్ చైర్లు ఏర్పాటు చేశారు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పు త్తా నరసింహారెడ్డి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పు త్తా కృష్ణ చైతన్య రెడ్డి, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి మండలంలోని పోలింగ్ స్టేషన్లో జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఎలాంటి సంఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ప్రత్యేకించి పోవడంలో ఉదయం జరిగిన సమస్యపై ఆ గ్రామంలో డిఎస్పి సీఐ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్. పెద్ద చెప్పలి. కోగా టం గ్రామాలను సందర్శించారు. కమలాపురం లో 75 శాతం పోలింగ్ జరిగినది. చెదురు ముదురు సంఘటన మినహా మొత్తం పోలింగ్ ప్రశాంతంగా జరగడం జరిగినది

# ఓటు హక్కును వినియోగించుకున్న పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట.మే.13 (తరణం ప్రతినిధి)రాజంపేట నియోజకవర్గం వైబియన్ పల్లి పోలింగ్ కేంద్రం 175 పోలింగ్ కేంద్రంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజంపేట, కోడూరు ఎన్నికల ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చాలా ప్రశాంతంగా ప్రాంతీయత వాతావరణంలో తమ తీర్పును తెలియజేశారని రాబోయే రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా పోతుకుంట రమేష్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు.

# ఓటు హక్కును వినియోగించుకున్న పసుపులేటి చలపతి.

మదనపల్లె మే 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) ఏపీలో శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ నేపథ్యంలో కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి వార్డు నెంబర్ 12 బూత్ నందు తన ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో అమూల్య మైందన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవడం ఆనందంగా ఉందన్నారు. ఇక ఎన్నికలు చాలా ప్రశాంతంగా జరిగాయని, ఓటర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన పోలింగ్ సజావుగా సాగిందని, ఓటర్లకు అధికారులు మెరుగైన సౌకర్యాలు కల్పించారని హర్షం వ్యక్తం చేశారు.



14.05_Thur-Tharanam 1-8.qxd 5/13/2024 9:16 PM Page 4



# జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్న పోలింగ్ సరళి

### జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్





అన్నమయ్య మే 13( తరణంబ్యూరో )జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ జరుగుతోందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. సోమవారం సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలోని 1609 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ఓటింగ్ సరళి జరుగుతోందన్నారు. జిల్లాలో మధ్యాహ్నం 1.00 గంటకే 45% పోలింగ్ నమోదు కావడం జరిగిందని ఓటర్లందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సాయంత్రం 6 గంటల వరకు క్యూ లైన్ లో ఉన్న ఓటర్లందరికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని క్యూలో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలని ఎన్నికల నిర్వహణాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యూ లైన్ లో ఉన్న ఓటర్ల గుర్తింపు కార్డులను పరిశీలించి పోలింగ్ కేంద్రాలలో వసతులు ఎలా ఉన్నాయి, పోలింగ్ ఎలా జరుగుతోందని ఓటర్లను అడిగి తెలుసుకున్నారు.

# ఓటు హక్కు ను వినియోగించుకోన్న నాయకులు.

### గెలుపు పై ఎవరి దీమా వారిదే.?

మదనపల్లి మే 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉమ్మడి పార్టీ ల ఎంపీ అభ్యర్థి మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తన సొంత మండలం కలికిరి లో ఓటు వేశారు. పీలేరు నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులతో కలసి వెళ్ళి ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకొన్నారు. అదే విధంగా రాజంపేట పార్లమెంట్ వైయస్ఆర్సిపి అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సదుం మండలం కుటుంబ సభ్యులతో కలసి ఓటు వేశారు. ఈ సందర్భంగా గెలుపు పై ప్రజల ఆశీస్సులు తమపై ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిదంగా మదనపల్లి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన బాబు ఓటు వేశారు. అలాగె వైయస్ఆర్సిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి, మాజీ ఎమ్మెల్సి నరేష్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యుల తో కలసి ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగింది. కాగా ఈ ఎన్నికల్లో అధికార వైకాపా తమదే విజయం అని దీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రజా వ్యతిరేక ఓటు తమను గెలిపిస్తుందని టిడిపి నమ్మకం తో ఉంది. అలాగే కూటమి ఎంపీ అభ్యర్థిని ఆశీర్వదిస్తారనే దీమా తో వున్నారు.



# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### చెదురు ముదురు ఘటనలు మినహా
### రాజంపేటలో ప్రశాంతం
### స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్న
### ప్రజలు, యువత ముఖ్య నాయకులు





రాజంపేట.మే.13 (తరణం ప్రతినిధి) రాజంపేట మండల వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు చెదురు ముదురు ఘటనలు మినహాయించి ఎన్నికలు ప్రశాంతగా జరిగాయి. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద జనాలు బారులు తీరారు. ఓటు వేసేందుకు యువత మహిళలు భారీ ఎత్తున ఆయా పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని క్యూలో నిలవడం జరిగింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఇతర దేశాల నుండి ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున ఉద్యోగస్తులు తరలిరావడం విశేషంగా మారింది. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల అధికారులు ఓటర్లకు చలువ పందిళ్లతో పాటు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డి.ఎస్.పి చైతన్య ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి ఎలాగడ్డ 134-ఏ పోలింగ్ కేంద్రంలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ తంబెల్ల వేణుగోపాల్ రెడ్డి, జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సమన్వయకర్త పోలీ సుబ్బారెడ్డి, తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొండ్లోలోపల్లె, సీతారామపురం, శవన వారి పల్లెల్లో స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నప్పటికీ ఉద్రిక్త పరిస్థితులకు వెళ్లకుండా ఎప్పటికప్పుడు పోలీసులు, అధికారులు సమన్వయంతో వివాదం సద్దుమణిగి ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేటట్లు కృషి చేశారు.



# వృద్ధులకు అండగా పోలీసులు

చక్రాయిపేట మే 13 (తరణం విలేకరి)ఓటు హక్కు వినియోగించుకోవడంలో వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు పోలీసులు తన సహకారాన్ని అందించారు . ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనదని ఓటును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఓటు శాతం పెంచేందుకు పోలీసులు తనవంతుగా వృద్ధులకు వీల్ చైర్ నందు తీసుకెళ్లి ఓటు వేయించడంలో ముందున్నారు. వారు డ్యూటీ చేస్తూనే వృద్ధులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తన వంతు కృషి చేశారు.



# మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న గంగిరెడ్డిపాలెం యువత





రాజంపేట.మే.13 (తరణం ప్రతినిధి) పట్టణ పరిధిలోని గంగిరెడ్డి పాలెం కు చెందిన యువత, సాయి నగరకు చెందిన యువత మొట్టమొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. వివిధ ప్రాంతాలలో విద్యనభ్యసిస్తున్న గంగిరెడ్డి పాలెం కు చెందిన అస్మిత, ప్రమిత, సందీప్, కార్తీక్, ప్రభాస్, రుక్కు, పండు, కిషోర్ తదితరులు పోలింగ్ బూత్ 161 బలిజిపల్లెలో, సాయి నగర్ కు చెందిన యువత శశాంక్ ,భార్గవ్, రాజశ్రీ లు మొదటిసారి ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకున్నారు. ప్రజా ప్రతినిధుల ఎన్నికల ప్రక్రియలో తాము కూడా భాగస్వామ్యమై, మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్నందుకు తమకు ఆనందాన్నిచ్చిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# క్యూ లైన్ లో ఉన్న వారందరికీ ఓటు హక్కు

### -వినియోగించుకునే అవకాశం ఈసీ కల్పించింది.
### -రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి ఋఖేష్ కుమార్ మీనా




అమరావతి మే 13 (తరణం బ్యూరో) ఓటింగ్ ప్రక్రియ ముగిసే నిర్ణీత సమయానికి కల్లా క్యూలైన్లో ఉన్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించబడిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. ఏ ఒక్కరూ ఆందోళన చెందకుండ ఆయన భరోసా ఇచ్చారు. రంపచోడవరం, పాడేరు, అరుకు నియోజకవర్గాల్లో సా. 4.00 గంటలకు మరియు పాలకొండ, కురుపాం, సాలూరు నియోజకవర్గాల్లో సా. 5.00 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ముగిసినప్పటికీ, క్యూలైన్లో ఉన్న వారందరికీ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. అదేవిధంగా ఇతర నియోజకవర్గాల్లో సా.6.00 గం. కల్లా క్యూ లైన్ లో ఉన్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. ,

# ఓటు వేయించడంలో అంగన్వాడీలు



చక్రాయపేట మే 13 (తరణం విలేకరి) ఓటు హక్కు వినియోగించుకోనె గర్భవతులు, పిల్లల తల్లు లకు తన వంతు సహకారంగా అంగన్వాడి ఆయాలు ఓటు వేసుకునే వారికి సహాయం అందించారు. గర్భవతులకు చేయూతనిస్తూ పిల్లలను ఆడిపించుకుంటూ తల్లులు ఓటు వేసుకున్నటకు ఇబ్బంది పడకుండా అవకాశం కల్పించారు.

# భగీరథ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు..శేఖర్ సగర పిలుపు

శేరిలింగంపల్లి, మే13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి భూమండలంపై సర్వజీవులకు ప్రాణాధారమైన పవిత్రమైన గంగను దివి నుండి భువికి తీసుకువచ్చిన శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. గచ్చిబౌలి అంజయ్య నగర్ లోని రాష్ట్ర సగర సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..సగర కుల గురువైన శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఈనెల 14వ తేదీ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కఠోరమైన దీక్షతో ఒంటి కాలుపై తపస్సు చేసి పరమశివుని ఒప్పించి మెప్పించి పవిత్ర గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహానుభావుడు భగీరథుడు అని, అలాంటి మహనీయుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడం ఈ సమాజానికి అవసరమని అభిప్రాయపడ్డారు. సగర జాతి కుల గురువైన భగీరథ మహర్షి జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, మండలం, జిల్లా కేంద్రాలలో సగరులు ఎక్కడికక్కడ ఘనంగా నిర్వహించాలని సగర జాతికి ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు భగీరథుని జయంతి వేడుకలు జరుపుతున్నప్పటికీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి ఎన్నికల కోడ్ రావడంతో ఈ సంవత్సరం నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న శ్రీ శ్రీ



భగీరథ మహర్షి జయంతి వేడుకలకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సగరులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, యువజన సంఘం అధ్యక్షులు సీతారాం సగర లు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్ర్రాలలు, ఓటింగ్ సరళి పరిశీలించినజిల్లా ఎస్పీ జానకి షర్మిల



ఖానాపూర్ మే 13(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఖానాపూర్ మండలం గోసంపల్లి తదితర ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను ఓటింగ్ సరళిని ఎస్పీ పరిశీలించారు ఎన్నికల ప్రశాంతంగా జరిగేలా ఖానాపూర్ సిఐ సైదారావు ఎస్సై లింబాద్రిలను ఆదేశించారు ఖానాపూర్ నియోజకవర్గం సమస్యగా ప్రాంతాలైన పోలింగ్ కేంద్రాలను ఎస్పీ స్వయంగా సందర్శించి నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించారు

## ఓటు హక్కు వినియోగించుకున్న..మున్సిపల్ చైర్మన్ తుమ్మల కుటుంబం



పటాన్ చేరు, మే 13 (తరణం ప్రతినిధి):పటాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి అమీన్ ఫుట్ మున్సిపల్ పరిధిలోని మహిళ భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఓటర్లందరూ తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యం పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మల సునీత, రుష్వవంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియగించుకున్నమెదక్ ఎంపీ అభ్యర్థి కుటుంబంతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి కుటుంబం



పటాన్ చేరు, మే 13 (తరణం ప్రతినిధి):పటాన్ చేరు నియోజకవర్గంలోని మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి తెల్లపూర్ మున్సిపల్ పరిధిలోని తమ కుటుంబ సభ్యులతో పాటు తెల్లపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి తో కలిసి తెల్లపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ..మెదక్ పార్లమెంటు పరిధిలోని ఓటర్లు అందరు తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యం పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల్లపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలిత సోమిరెడ్డి, ప్రముఖ బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ మల్లెపల్లి సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బహిష్కరించిన అల్లంపల్లి గ్రామస్తులు



ఖానాపూర్( కడం )మే 13(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లోని కడెం మండలం అలంపెల్లి బాబా నాయక్ తండగ్రామస్తులు పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించారు తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం నిర్మించలేదని ఎన్నికలను ఉదయం 11 గంటల వరకు ఒక్కరు కూడా ఓటు వేయకుండా బహిష్కరించారు

## ఓటు హక్కు వినియోగించుకున్న గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్..కొమిరిశెట్టి సాయిబాబా కుటుంబం



శేరిలింగంపల్లి, మే 13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా తమ కుటుంబ సభ్యులతో కలిసి ఖాజాగుడా లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కొమిరిశెట్టి సాయిబాబా మాట్లాడుతూ..గచ్చిబౌలి పరిధిలోని ఓటర్లందరూ తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యం పరిరక్షణకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు మన హక్కు, ఓటు వెయ్యడం మన భాధ్యత

### ఓటు హక్కు వినియోగించుకున్న..కాట దంపతులు



పటాన్ చేరు, మే 13 (తరణం ప్రతినిధి):పటాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ లో పటాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, అమీన్ పూర్ కౌన్సిలర్ వారి సతీమణి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ లు పటాన్ చేరులో గల అమీన్ పూర్ మున్సిపల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యంలో ఎన్నికల వ్యవస్థ అద్భుతమైనదని, ఓటు మన హక్కు, ఓటు వెయ్యడం మన భాధ్యత ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘవాన్



నిర్మల్ మే 13( తరణం బ్యూరో ) ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అనేది ప్రజలందరికీ రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం అని నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని జెడ్పీ కార్యాలయంలోని 237 వ నంబర్ పోలింగ్ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కలెక్టర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సంధ్బంగా కలెక్టరేట్ మాట్లాడుతూ, ఓటర్లంతా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ఓటింగ్ శాతం పెరిగిందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పోలింగ్ కేంద్రంలో గల ఏర్పాట్లను పరిశీలించారు. శాంతి భద్రతలకు బంగం కలగకుండా సహకరించాలని పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రశాంతంగా ఓటింగ్ తరలి జరగాలని ప్రజలను జిల్లా కలెక్టర్ కోరారు

## ఓటు హక్కు వినియోగించుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు



ఖానాపూర్ మే 13(తరణం బ్యూరో ) పార్లమెంట్ ఎన్నికల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వేదమ బొజ్జు పటేల్ సోమవారం తన స్వగ్రామం అయిన ఉట్నూర్ మండలం ఘన్పూర్ లో ఓటు హక్కు వినయోగించు కున్నారు అందరు ఓటు హక్కు వినియోగించు కోవాలని కోరారు

## ఓటు వేసిన మియపూర్ బిజెపి నాయకుడు..గుండె గణేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, మే 13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియపూర్ డివిజన్ లో తమ మిత్రులతో కలిసి మియపూర్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా గుండె గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి పరిధిలోని ఓటర్లందరూ తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యం పరిరక్షణకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మల్లేష్, శివరాజ్, శ్రీనివాస్, రాము, శివ, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా స్వీప్ ఆధ్వర్యంలో కొత్త ఓటర్లకు ఘన స్వాగతం



నిర్మల్ మే 13(తరణం బ్యూరో ) కొత్తగా ఓటర్లు గా నమోదైన వాళ్ళని ప్రేరేపించడానికి స్వీప్ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా లో ని సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో సంప్రదాయ సిద్ధంగా బాజా భజంత్రీలతో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రేరణ కల్పించారు కొత్తగా ఓటర్ గా నమోదైన వాళ్లు మాట్లాడుతూ తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకోవడంతో పాటు స్వీప్ ఆధ్వర్యంలో స్వాగతం పలకడం ఆనందంగా ఉందని ఓటు ను సమర్థ వంతంగా వినియోగించుకొని దేశ అభివృద్ధికి భాగమవుతామని ఓటర్లు తన మనోభావాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు

14.05_Thur-Tharanam 1-8.qxd 5/13/2024 9:16 PM Page 6



## ఓటు హక్కు వినియోగించు కున్న..జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ కుటుంబం



పఠాన్ చేరు, మే 13 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్ వారి సతీమణి రాజశ్రీ, కుమారుడు జయదీప్ కుటుంబ సభ్యులతో పఠాన్ చేరు నియోజకవర్గం జిన్నారం మండలం వావిలాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారి ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ఎన్నికల వ్యవస్థ అద్భుత మైనదని తెలిపారు. ఓటు మన హక్కు, ఓటు వెయ్యడం మన భాద్యత ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.

# జియాగూడ యాదవ సంఘం జగ్గాని జగన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా భేరి రామచందర్ యాదవ్ జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి, మే 13 (తరణం ప్రతినిది):జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు గజ్జి రమేష్ యాదవ్, సైదులు యాదవ్, మలేష్ యాదవ్, సంఘం బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ వారి స్వగృహంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అలు పెరుగని ప్రజా నాయకుడు భేరి రామచందర్ యాదవ్ కి వాడవాడల అభిమానులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భేరి రామచందర్ యాదవ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయో భిలాషులు, అభిమానులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రామచందర్ యాదవ్ అభిమానులు ఆలయంలో పూజలు నిర్వహిస్తూ తమ అభిమాన నాయకుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని నిత్యం బీసీ ప్రజా సమస్యలపై పోరాటం సలిపే మా ప్రియతమ నాయకుడు చల్లగా ఉండాలని ఆ దేవుని కోరారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ కీర్తిశేషులు వెంకటమ్మ యాదవ్ మదర్స్ డే శుభాకాంక్షలు మనస్ఫూర్తిగా తెలుపుకున్నారు. ప్రపంచ మహిళలందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. తన పుట్టినరోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక యువజన అధ్యక్షులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బేరి రామచంద్ర జన్మదిన పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్య నారాయణ యాదవ్, కిరణ్ యాదవ్, రాజు యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, పివిఎస్ రావు, గుల్మోహన్ పార్క్, నేతాజీనగర్ యువజన సంఘం సభ్యులు సాయి చరణ్, అశోక్, శేరిలింగంపల్లి యాదవ సంఘం అధ్యక్షులు అందిల సత్యనారాయణ యాదవ్ బృందం, సత్యనారాయణ, పాశం సత్యనారాయణ యాదవ్, ఊరెళ్ళ శ్రీశైలం యాదవ్, రాము యాదవ్, బాలరాజు నాయక్, బాల్ రాజు సాగర్, కాలనీవాసులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా సన్మానించారు.

## ఓటు హక్కు వినియోగించు కున్న..జర్నలిస్ట్ కృష్ణ కుటుంబం



శేరిలింగంపల్లి, మే 13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ కు చెందిన జర్నలిస్ట్ బి.కృష్ణ తమ కుటుంబ సభ్యులతో కలిసి తారానగర్ లోని అక్ష ఫార్డ్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ కృష్ణ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి పరిధిలోని ఓటర్లు అందరు తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యం పరిరక్షణకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, శంకర్, మాధురి, పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా 70 శాతం పోలింగ్



నిర్మల్ మే 13(తరణం బ్యూరో ) అదిలాబాద్ పార్లమెంటుకు సోమవారం జరిగిన ఎన్నికల్లో నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి జిల్లా లోని నిర్మల్ ఖానాపూర్ ముధోల్ నియోజకవర్గం లో 70% ఓటు హక్కును వినియోగించుకున్నారు ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ 9 గంటలకు 16% కాగా ఒంటిగంటకు 52 శాతం మూడు గంటలకు 62% 5 గంటల వరకు ఖానాపూర్ లో 67% నిర్మల్ లో 69 శాతం ముధోల్ లో 72 శాతం ప్రశాంతంగా ఓటింగ్ సరళి జరిగింది సాయంత్రం 7 గంటల వరకు మరో 10 శాతం పెరిగి 80 శాతం వరకు జరగనుంది అదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాల్లోనూ చిన్న చిన్న సమస్యల తప్ప ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్మల్ ఆదిలాబాద్ ఎస్పీల ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రశాంతంగా జరిగాయి

## ఓటు హక్కు వినియోగించుకున్న చందానగర్‌కాంగ్రెస్ సీనియర్ నాయకుడు..మిర్యాల రాఘవరావు కుటుంబం



శేరిలింగంపల్లి, మే 13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మిర్యాల రాఘవరావు, మిరియాలు సుగుణ తమ కుటుంబతో కలిసి చందానగర్ లోని సరస్వాతి విద్యమందిరం స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా మిర్యాల రాఘవరావు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి పరిధిలోని ఓటర్లు అందరు తమ విలువైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యం పరిరక్షణకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాల కుటుంబం, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించున్న..కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కుటుంబం



శేరిలింగంపల్లి, మే 13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని శారద విద్యా మందిర్ లోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఉప్పలపాటి శ్రీకాంత్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలని కోరారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు అనే ఆయుధాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి.

### .కార్పొరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి,మే 13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, యువ నాయకులు ఆదిల్ పటేల్ లింగంపల్లి డోయేన్స్ టౌన్ షిప్ లోని విద్యాంజలి హై స్కూల్లో తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఈ సందర్భంగా హమీద్ పటేల్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని, ప్రజా సంక్షేమంలో, ప్రజా పరి రక్షణలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ఓటు హక్కు అన్నిటికంటే బలమైనది అని కాబట్టి ప్రతి ఒక్కరూ మీ పోలింగ్ బూతులకు చేరుకోని, ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదిల్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కొత్తగా ఓటు హక్కు వినియోగించుకున్న యువత



శేరిలింగంపల్లి, మే 13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని భారతదేశానికి జరుగుతున్న 18వ 17 లోక్ సభ ఎన్నికలు దేశవ్యాప్తంగా ఆసక్తి కరంగా అధికార పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తామని ప్రతిపక్ష పార్టీ మేమే అధికారులకు వస్తామని దేశాన్ని మేము మారుస్తామంటే మేమే మారుస్తాం అంటూ ప్రభకలు పలుకుతున్న తరుణంలో దేశంలో లక్షలాది కొత్త యువత ఓట్లు పెరుగుతూ సామాన్యులు సైతం మార్పులు కోరుకునే విధంగా ఆలోచిస్తున్నారు. అలాంటి తరుణంలో నేటి ఓటింగ్ లో అనేక మంది కొత్త ఓటర్లు ఓటు వేయడానికి తమ ఆసక్తిని చూయించారు. అలాంటి వారిలో మియాపూర్ ప్రాంతం నుండి స్టాలిన్ నగర్ లో వనం స్టాలిన్ సాగర్, పోగుల ఆగయ్య నగర్ నుండి కర్ర దీపక్ కర్ర మాధురి లు భారత సమాజ మార్పు కోరుతూ తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఇలాంటి నూతన యువతరం లక్షలాది మంది భారతదేశంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో ఉన్నారు.

## ఖానాపూర్ లో ఓటు హక్కు వినియోగించుకున్ననాయకులు మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్ రవీందర్ రావు,జాన్సన్ నాయక్



ఖానాపూర్ మే 13(తరణం బ్యూరో ) పార్లమెంటు ఎన్నికల్లో ఖానాపూర్ నియోజకవర్గం లో నీ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్, మాజీ ఏపీపీఎస్ సభ్యులు పైడిపల్లి రవీంద్రరావు ఖానాపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ తమ తమ పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు

# నీ ఓటు ఎటువైపు పోవాలో నీ చేతుల్లోనే ఉంది.. ఓటు విలువ చెప్పిన హీరోలు



హైదరాబాద్: మే 13. (తరణం బ్యూరో) ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్ ప్రక్రియ జరుగుతోంది. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.పలు సినిమాల్లోనూ ఓటు హక్కు ప్రయోజనాన్ని తెలియజేస్తూ దర్శకులు సన్నివేశాలను తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఓట్ల పండగ నడుస్తున్న సందర్భంగా వివిధ సినిమాల్లో మన హీరోలు ఓటు గురించి చెప్పిన డైలాగ్స్ ఇవే..

# గత ఎన్నికల్లో మౌనవ్రతం అని చెప్పానేమో..!:

## చిరంజీవి ఫన్నీ కామెంట్స్



హైదరాబాద్: మే 13. (తరణం బ్యూరో)తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్ సందడి కనిపిస్తోంది. కొన్ని ప్రాంతాలు మినహా ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు సజావుగా సాగుతున్నాయి.సినీ ప్రముఖులు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. అక్కడితో తమ బాధ్యత పూర్తయిందనుకోకుండా సోషల్‌మీడియా వేదికగా ఓటర్లను చైతన్య పరుస్తున్నారు. చిరంజీవి , ఎన్టీఆర్ , అల్లు అర్జున్ నాగచైతన్య రాజమౌళి , అల్లు అరవింద్ తదితరులు హైదరాబాద్‌లో తమ ఓటు వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ క్రమంలోనే చిరంజీవి గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను గుర్తు చేసుకున్నారు. పోలింగ్ బూత్ నుంచి బయటకు వస్తూ 'లాస్ట్‌టైమ్ మౌనవ్రతం అని చెప్పాననుకుంటా' అంటూ నవ్వులు పంచారు. "మా కుటుంబమంతా ఓటేసింది. ఓటు మన హక్కు మాత్రమే కాదు... అది మన బాధ్యత. అది మన రాష్ట్ర, దేశ రూపురేఖలను మార్చేస్తుంది. మనకు సుపరిపాలన అందిస్తారనే నమ్మకం ఉన్న అభ్యర్థులను ఎన్నుకోండి" అని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో ఆయన ఓటు వేశారు."ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి" అని ఎన్టీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఓబుల్‌రెడ్డి స్కూల్‌లో ఆయన ఓటు వేశారు.అది మంచిది కాదు: రాజమౌళి"గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఓటింగ్ శాతం తగ్గిందన్నారు. అది మనకు మంచిది కాదు. బాధ్యతాయుత పౌరులమని దేశానికి చాటి చెప్పండి. రండి.. ఓటెయ్యండి" అని దర్శకుడు రాజమౌళి విజ్ఞప్తి చేశారు. షేక్‌పేట్ ఇంటర్నేషనల్ స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.విద్యావంతులు కదలిరావాలి: అల్లు అరవింద్"ఈరోజు సెలవు అనే ఉద్దేశంతో ఇంట్లోనే ఉండకండి. ఏ పార్టీ వస్తే ఏమవుతుంది? అనే ఆలోచన మానుకోండి. రండి.. బయటకొచ్చి ఓటేయండి. లేదంటే చాలా కోల్పోవాల్సి వస్తుంది. ఓటు వేయకపోతే ఏ పార్టీ గురించి, దేశం గురించి మాట్లాడే హక్కు లేదు. ముఖ్యంగా చదువుకున్న వారి ఓటు శాతం చాలా తక్కువగా ఉంటుంది. వారంతా కదిలొచ్చి ఓటేస్తేనే మనం అనుకున్న రాజ్యం వస్తుంది" అని నిర్మాత అల్లు అరవింద్ అన్నారు."ఓటు వేయడం హక్కు, బాధ్యత. ఈరోజు సెలవని హాయిగా నిద్ర పోకండి. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి" – నటుడు తనికెళ్ల భరణి"దేశ భవిష్యత్తు కోసం ఓటేశా. మీరూ తప్పకుండా ఓటు హక్కుని సద్వినియోగం చేసుకుని, దేశ అభివృద్ధికి తోడ్పడండి" – నటుడు నరేశ్

# నాకు కాబోయే వాడు ఇలా ఉండాలి:

## కృతి సనన్



ఇంటర్నెట్ డెస్క్: మే 13 (తరణం బ్యూరో)తనకు కాబోయే భర్త తన వృత్తిని గౌరవించాలన్నారు హీరోయిన్ కృతి సనన్ నటిగానే కాకుండా నిర్మాతగానూ బిజీగా మారిన ఆమె తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాబోయే భర్తకు ఉ ఒడాల్సిన గుణగణాలను వర్ణించారు."ఏ విషయంలోనైనా మనం ఆశ పెట్టుకుంటే ఒత్తిడికి లోనవుతాం. అందుకే నేను ఆశ పెట్టుకోను. ఏది జరిగినా స్వీకరించడానికి సిద్ధంగా ఉ ంటాను. నాకు కాబోయే భర్త నాతో నిజాయతీగా ఉండాలి. నన్ను నవ్వించాలి. నన్ను, నా పనిని గౌరవించాలి. నాతో ఎక్కువ సమయం గడపాలి. అన్నింటికంటే ముఖ్యమైన విషయం.. నన్ను బాగా చూసుకోవాలి. అన్ని విషయాల్లో నాకు సరితూగాలనే కోరిక లేదు" అని చెప్పారు. గత కొంతకాలంగా లండన్‌కు చెందిన వ్యాపారవేత్త కబీర్ బహియాతో కృతి డేటింగ్‌లో ఉందంటూ వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. వారిద్దరూ కలిసి ఉన్న ఫొటో ఒకటి సోషల్ మీడియాలో ఇటీవల వైరలైంది. దీంతో ఈ ఊహాగానాలు మరింత జోరందుకున్నాయి. అయితే వీటిపై ఆమె ఇప్పటివరకు స్పందించలేదు.'కల్కి' సీజీ వర్క్‌పై నిర్మాత ఫన్నీ పోస్ట్.. నాగ్ అశ్విన్ ఏమన్నారంటే!సినిమాల విషయానికొస్తే.. 'ది క్రూ'తో కృతి మరో విజయాన్ని సొంతం చేసుకున్నారు. రాజేశ్ కృష్ణన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మంచి కలెక్షన్లు రాబట్టింది. అలాగే 'దో పత్తీ' పనుల్లో బిజీగా ఉన్నారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిలిమ్స్' పతాకంపై ఆమె నిర్మించనున్న మొదటి సినిమా ఇది. దీనికోసం రోజుకు 16 నుంచి 17 గంటలు పని చేస్తున్నట్లు తెలిపారు. స్క్రిప్ట్, పాత్రలు, సంగీతం అన్ని విభాగాల్లోనూ భాగమైనట్లు తెలిపారు. నటిగా ఎంతోమంది అభిమానిస్తున్నారని.. నిర్మాతగానూ తనను ఆదరించాలని కోరారు.

# నంద్యాల పర్యటనపై క్లారిటీ ఇచ్చిన అల్లు అర్జున్



హైదరాబాద్: మే 13. (తరణం బ్యూరో) తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని సినీ నటుడు అల్లు అర్జున్ అన్నారు. ఫిలింనగర్‌లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఓటు వేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు."నాకు ఏ రాజకీయ పార్టీతో అనుబంధం లేదు. నాకు అన్ని పార్టీలు ఒక్కటే. నా అనే వ్యక్తులు ఏ పార్టీలో ఉన్నా, లేకపోయినా వ్యక్తిగతంగా నా మద్దతు ఉంటుంది. మా మావయ్య పవన్‌కల్యాణ్‌కు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది. నంద్యాలలో రవిగారికి కూడా అలాగే మద్దతు తెలిపా. ఒకవేళ భవిష్యత్‌లో మా మావయ్య చంద్రశేఖర్‌గారు, బన్నివాస్ ఇలా వ్యక్తిగతంగా నాకు దగ్గరైన వ్యక్తులెవరికైనా మద్దతు ఇవ్వాల్సి వస్తే ఇస్తా. శిల్పా రవి 15ఏళ్లుగా నాకు మిత్రుడు. 'బ్రదర్ మీరెప్పుడైనా రాజకీయాల్లోకి వస్తే, మీ ఊరు వచ్చి సపోర్ట్ చేస్తా' అని మాటిచ్చాను. 2019లో ఆయన రాజకీయాల్లోకి వచ్చాక వెళ్లి కలవలేకపోయాను. ఇచ్చిన నిలబెట్టుకునేందుకు ఒక్కసారైనా కనపడాలని నా మనసులో ఉంది. ఈసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తెలిసి, నేనే ఫోన్ చేసి వస్తానని చెప్పాను. అందుకే నా భార్యతో కలిసి నంద్యాల వెళ్లాను. వ్యక్తిగతంగా ఆయనకు శు భాకాంక్షలు చెప్పి వచ్చేశాను. నాకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం అస్సలు లేదు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుకుంటున్నాను" అని అల్లు అర్జున్ అన్నారు.ఇంతకీ ఏం జరిగిందటే..నంద్యాలలో సినీ నటుడు అల్లు అర్జున్ పర్యటన వివాదాస్పదంగా మారింది. ఆయన పర్యటనకు రిటర్నింగ్ అధికారి ముందస్తు అనుమతులు ఇవ్వలేదు. నంద్యాల ఎమ్మెల్యే, వైకాపా అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి శనివారం ఉదయం అల్పాహారానికి అల్లుఅర్జున్ వచ్చారు. వైకాపా శ్రేణులు వ్యూహాత్మకంగా పట్టణ శివారు నుంచే భారీ వాహనాలు, మోటారు సైకిళ్లతో ప్రదర్శనగా పట్టణంలోకి ఆయనను తీసుకువచ్చాయి. ఆయన పర్యటనకు అధికారిక అనుమతులూ లేకపోయినా పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఈ విషయాన్ని కొందరు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించారని సినీనటుడు అల్లుఅర్జున్, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డిలపై శనివారం రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎన్నికల అధికారి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో 30 పోలీసు యాక్టు, 114 సెక్షన్ అమల్లో ఉన్నా.. ఎన్నికల అధికారి అనుమతి లేకుండా శిల్పా చంద్రకిశోర్‌రెడ్డి ఇంటికి అల్లు అర్జున్ వచ్చారని.. అక్కడ వేలమంది గుమిగూడారని చెప్పారు.

# అవును.. వారి స్టైల్ కాపీ చేశా:

## నెటిజన్ ప్రశ్నపై జాన్వీ కపూర్



ఇంటర్నెట్ డెస్క్: మే 13. (తరణం బ్యూరో)తన కొత్త సినిమా 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రచారంలో ఫుల్ జిజీగా ఉన్నారు జాన్వీ ప్రెస్‌మీట్‌లు, ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ చిత్ర విశేషాలు పంచుకుంటున్నారు. ఖాళీ సమయం దొరకగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో తాజాగా ముచ్చటించారు. ఈ క్రమంలో ఓ నెటిజన్ జాన్వీ ఫ్యాషన్ గురించి ప్రశ్నించాడు. "హాలీవుడ్ నటి జెండయా, బిగ్‌బాస్ ఫేమ్ ఉర్ఫీ జావేద్ ఫ్యాషన్ స్టైల్‌ని కాపీ చేశారు.. నిజమేనా?" అని అడగ్గా అవునని ఆమె సమాధానమిచ్చారు. "జెండయా తన 'ఛాలెంజర్స్' సినిమా కోసం చేసిన ప్రమోషన్స్ నాకు ప్రేరణ. ఉర్ఫీ ఫ్యాషన్ సైతం క్రియేటివ్‌గా ఉంటుంది. ఏదైనా సినిమాని ప్రమోట్ చేసేటప్పుడు అందులో నటించిన పాత్రకు తగ్గ డ్రెస్సింగ్ స్టైల్ ఉండాలని భావిస్తా" అని పేర్కొన్నారు.ప్రమోషన్స్‌లో భాగంగా దిగిన స్టిల్స్‌ని జాన్వీ ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకుంటున్నారు. వాటిలోని రెడ్ కలర్ డ్రెస్సు స్టిల్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. ఆ డ్రెస్సు.. గతంలో ఉర్ఫీ ధరించిన ఓ డ్రెస్సును పోలి ఉండడంతో సదరు నెటిజన్ జాన్వీని స్పష్టత కోరాడు. క్రికెట్ నేపథ్యంలో దర్శకుడు శరణ్ శర్మ 'మిస్టర్ అండ్ మిసెస్ మహి'ని తెరకెక్కించారు. ఈ నెల 31న సినిమా విడుదల కానుంది. ఎన్టీఆర్ హీరోగా రూపొందుతున్న 'దేవర'లో జాన్వీ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు, రామ్ చరణ్ (%ఖఎ జష్ఖుతీఖఅ%) కథానాయకుడిగా బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రంలోనూ తనే హీరోయిన్.

# కల్కి' సీజీ వర్క్‌పై నిర్మాత ఫన్నీ పోస్ట్.. నాగ్ అశ్విన్ ఏమన్నారంటే



ఇంటర్నెట్ డెస్క్: మే 13. (తరణం బ్యూరో)ప్రభాస్ హీరోగా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'కల్కి 2898 ఈ సినిమా నిర్మాత స్వప్నదత్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ సరదా పోస్ట్‌లు పెడుతుంటారు. తాజాగా 'కరెంట్ ఎఫైర్స్ ఆఫ్ వైజయంతి' అంటూ నాగ్ అశ్విన్‌కు తనకు మధ్య జరిగిన సరదా సంభాషణను ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. "కల్కి' సీజీ వర్క్ చేస్తున్న వారంతా ఓటువేయడానికి హైదరాబాద్ నుంచి వాళ్ల ఊర్లకు వెళ్లారు ఇప్పుడెలా' అని నాగ్ అశ్విన్ అనగా.. 'ఎవరు గెలుస్తారేంటి' అని స్వప్న అడిగారు. దానికి ఆయన సరదాగా బదులిస్తూ..'ఎవరు గెలిస్తే నాకెందుకండీ.. నా సీజీ షాట్స్ ఎప్పుడు వస్తాయో అని నేను ఎదురుచూస్తున్నా' అన్నారు. దీంతో 'కల్కి' గ్రాఫిక్స్ వర్క్ ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు అర్థమవుతోంది. మరోవైపు ఈ చిత్రాన్ని జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈలోగా వర్క్ అంతా పూర్తి చేయాలని మూవీ యూనిట్ ప్రయత్నిస్తుంది.అందుకే పవన్ కల్యాణ్ 'గబ్బర్ సింగ్' చేయలేనన్నారు..

# 11 నెలల తర్వాత ఓటీటీలోకి వస్తున్న రొమాంటిక్ కామెడీ మూవీ




ఇంటర్నెట్‌డెస్క్: మే 13. (తరణం బ్యూరో)విక్కీ కౌశల్, సారా అలీఖాన్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'జర హట్కే జర బచ్కే' . లక్ష్మణ్ ఉటేకర్ దర్శకుడు.గతేడాది జూన్‌లో విడుదలైన రొమాంటిక్ కామెడీ ఫిల్మ్‌గా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. రూ.40కోట్లతో నిర్మించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.115 కోట్లు వసూలు చేసింది. విక్కీ కౌశల్, సారా అలీఖాన్ కెమిస్ట్రీ, లక్ష్మణ్ మూవీని తీర్చిదిద్దిన విధానం మెప్పించింది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో సినిమా ఈ చిత్ర స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకుంది. సాధారణంగా విడుదలైన నెల రోజులకే సినిమాలు ఓటీటీలోకి వచ్చేస్తున్న తరుణంలో ఈ మూవీ మాత్రం ఇప్పటివరకూ స్ట్రీమింగ్‌కు రాలేదు. మే 17వ తేదీ నుంచి ఈ చిత్రాన్ని (నివ ఓుతీుు ఝుఎష్ట్రనివ శీ%) హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జియో సినిమా ప్రకటించింది.కథేంటంటే: కపిల్ దూబే (విక్కీ కౌశల్), సౌమ్య చావ్లా (సారా అలీఖాన్) కొత్తగా పెళ్లయిన జంట. మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారు. కొడుకు కపిల్‌కు పెళ్లి కావడంతో తమ గదిని అతడికి ఇచ్చి, హాల్లోనే పడుకుంటారు తల్లిదండ్రులు. మరోవైపు భర్తతో సరదాగా గడుపుదామంటే అత్తమామలు ఇంట్లోనే ఉ ంటారు. దీంతో సౌమ్య కొత్తగా ఇల్లు తీసుకోవాలనుకుంటుంది. ఆవాస్ యోజన పథకం ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుందని తెలిసి, దరఖాస్తు చేద్దామని వెళ్తాడు కపిల్. అయితే, అక్కడి అధికారితో గొడవపడి వస్తాడు. మరి సొంత ఇంటి కోసం కపిల్, సౌమ్య ఏం చేశారు? విడాకులు ఎందుకు తీసుకోవాల్సి వచ్చింది? ఈ క్రమంలో వాళ్లకు ఎదురైన పరిస్థితులు ఏంటి?చివరకు కొత్త జంట కల నెరవేరిందా? అన్నది మిగిలిన కథ

14.05_Thur-Tharanam 1-8.qxd 5/13/2024 9:16 PM Page 8



# ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీ డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి కుటుంబం

(అనకాపల్లి.మే13, తరణం ప్రతినిధి)ఏపీవ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఎంతో ఉత్సాహంతో తరలి వస్తున్నారు.దీనిలో భాగంగా అనకాపల్లి నియోజకవర్గంలో ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద జనం బారులు తీరారు. ప్రముఖులు రాజకీయ నాయకులు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అనకాపల్లి పట్టణం పోలింగ్ బూత్ 202 జీవీఎంసీ పెద్ద హై స్కూల్ నందు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా సత్యవతమ్మ మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి 5 సంవత్సరాలకి ఒక్కసారి సమాన విలువ కల్పించేది ఓటు.ఓటుకు ఉన్న విలువ ఎంతో గ్రేటు,ఓటు కోసం ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టిన మంచి వ్యక్తులకి,మంచి ప్రభుత్వం రావాలని,ప్రతి ఒక్కరూ ఆలోచించి, ప్రజాస్వామ్యం, పరిరక్షణకు,సహకరించి,మన బాధ్యతగా ప్రతి ఒక్కరూ మీ పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటు వేయాలని తెలియజేశారు.



# దుమ్మురేపిన' గాలివాన.. ముంబయిలో మెట్రో, సబ్అర్బన్ సర్వీసులకు అంతరాయం

ఇంటర్నెట్ డెస్క్: మే 13. (తరణం బ్యూరో) కొన్నిరోజులుగా వేడితో సతమతమవుతోన్న ముంబయిని ఈ సీజన్‌లో తొలి వర్షం పలకరించింది. అయితే, నగరంలో పలు ప్రాంతాల్లో అకాల వర్షంతోపాటు ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి.కొన్నిచోట్ల తీవ్ర స్థాయిలో దుమ్మురేగింది. బలమైన గాలులకు హోర్డింగులు విరిగిపడ్డాయి. కొన్నిచోట్ల వైర్లు తెగిపడ్డాయి. దీంతో మెట్రోతోపాటు లోకల్ రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. థాణె, పాల్ఘర్, ముంబయి ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.దాదర్, కుర్లా, మాహిమ్, ఘాట్‌కోపర్, ములుండ్, విక్రోలితోపాటు దక్షిణ ముంబయిలో కొన్ని ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం తేలికపాటి వర్షంతోపాటు, బలమైన గాలులు వీచాయి. కొన్నిచోట్ల దట్టమైన దుమ్ము ఎగిసిపడింది. భవనాలపై ఉన్న హోర్డింగులు కూలిపోయాయి. అనేక ప్రాంతాల్లో స్తంభాలు, చెట్లు



నేలకొరిగాయి. దీంతో పలు మార్గాల్లో మెట్రో సేవలు తాత్కాలికంగా నిలిపివేశారు. సబ్అర్బన్ రైళ్లకూ అంతరాయం ఏర్పడింది. అనేక చోట్ల విద్యుత్తును నిలిపివేశారు.

# నిజ్జర్ కేసు దర్యాప్తులో చెప్పుకోదగ్గ అంశాలేవీ బయటపడలేదు:

## జైశంకర్

ఇంటర్నెట్‌డెస్క్: మే 13. (తరణం బ్యూరో)నిజ్జర్ హత్యకేసుకు సంబంధించి పనికొచ్చే సమాచారం ఏదీ భారత్ చేతికి అందలేదని విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు.ఈ కేసుకు సంబంధించి కెనడా ప్రభుత్వం నాలుగో అరెస్టు చేయడంపై సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో స్పందించారు. నిజ్జర్ హత్యపై కెనడా నుంచి ఎటువంటి విలువైన సమాచారం అందినా భారత్ కచ్చితంగా దానిపై దర్యాప్తు చేసేదన్నారు. "అసలు మాకు ఇంత వరకు ఏ సమాచారం అందలేదు. ఆ కేసుకు సంబంధించి గత కొన్ని రోజుల్లో ఏ కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయో నాకు తెలియదు. సాధారణంగా విదేశీయులను అరెస్టు చేస్తే కాన్సులర్ విధానాల్లో భాగంగా ఆ దేశ దౌత్య కార్యాలయానికి సమాచారం అందించాలి. వాస్తవానికి భారత్-కెనడా మధ్య చర్చలు జరిగాయి. మీరు వేర్పాటువాదులు, నేరగాళ్లు, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారని చెప్పాం. వారిలో చాలా మందిని భారత్‌కు అప్పగించాలని కోరాం. మా దౌత్యవేత్తలకు పొంచి ఉన్న ముప్పుపై వారి వద్ద పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశాం" అని జై శంకర్ పేర్కొన్నారు. సరిహద్దు వివాదానికి నెహ్రూనే కారణం..నెహ్రూ వైఖరి కారణంగా చైనాతో తలెత్తిన సరిహద్దు వివాదానికి.. కాంగ్రెస్ మోదీని నిందిస్తోందని జైశంకర్ పేర్కొన్నారు. "భారత్ నుంచి 1958-62 మధ్యలో చైనా చాలా భూమిని లాక్కొంది. కానీ, కాంగ్రెస్ వారు మాట్లాడే సమయంలో తప్పు దోవ పట్టించేలా చైనా భూమి ఆక్రమించిందనే చెబుతారు.. కానీ, అది 1962లో లాక్కొన్న భూమి అని వెల్లడించరు. వారి తప్పు లేదన్నట్లే ఉంటారు. చైనా వైపు నుంచి సవాళ్లున్నాయి. ఆ దేశం ఒప్పందాలను ఉల్లంఘిస్తోంది. సరిహద్దుల్లో భారీగా



సైనికులను మోహరించింది. ఓ పక్క కొవిడ్‌ను ఎదుర్కొంటూనే మన దేశం సరిహద్దుల్లో మోహరింపులు జరిపింది. దేశం మన సైన్యానికి మద్దతుగా ఉండాలి. మీ సైనికులను, ప్రజలను తక్కువ చేయడం బాధాకరం" అని వెల్లడించారు. భారత్‌కు ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం వచ్చే విషయంపై జైశంకర్ ఆశాభావంగా ఉన్నట్లు వెల్లడించారు. దానిపై చర్చలు ఊపందుకొన్నాయని చెప్పారు. ఐరాసలో సంస్కరణలకు ప్రపంచ దేశాలు అనుకూలంగా ఉన్నాయి. భారత అభ్యర్థిత్వానికి మద్దతునిస్తున్నాయని అన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## జిల్లాలో సుమారుగా 75 శాతానికి పైగా పోలింగ్ ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు



నెల్లూరు మే 13(తరణం బ్యూరో )ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కొన్నిచోట్ల చెదురు ముదురు సంఘటనలు మినహా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం ఏడు గంటలకే పోలింగ్ కేంద్రాలకు భారీ ఎత్తున ఓటర్లు చేరుకున్నారు. పోలింగ్



సోమవారం సాయంత్రం 6 గంటలకు 75% కు పైగా చేరుకుంది. చిల్లకూర్లో ఉన్న పోలింగ్ కేంద్రం వద్ద వైకాపా, టిడిపి నాయకులు బాహాబాహీ కి తలపడ్డారు. సైదాపురం మండలం చాగనం, మర్లపూడి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఇరు వర్గాల వారు తలపడ్డారు. గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలో పలు కేంద్రాల వద్ద టీడీపీ, కూటమి నాయకుల మధ్య వివాదాలు చోటు చేసుకున్నాయి. పోలీసుల జోక్యంతో సద్దుమణిగాయి. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో అధిక శాతం పోలింగ్ నమోదయింది.

# రాయచోటిలో ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



అన్నమయ్య మే 13( తరణం బ్యూరో) అన్నమయ్యజిల్లా కేంద్రంలో రాయచోటి పట్టణంలోని మాసాపేట మార్కెట్ యార్డ్ సమీపంలోని 169 నెంబర్ గల పోలింగ్ బూత్ లో సోమవారం జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని ఓటర్లు అందరూ నిర్భయంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్



కడప మే 13 ( తరణం బ్యూరో)ప్రజాస్వామ్యంలో ఓటు చాలా పవిత్రమైనదని ప్రతి వ్యక్తి ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఉదయం ఏడు గంటలకు జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లో ప్రజాస్వామ్య పండగ ప్రారంభమైందని అన్నారు.. ఈ రోజు మనం వేసే ఓటు ప్రజాస్వామ్య పటిష్ఠతకు ప్రామాణికం. ప్రజాస్వామ్య ద్విగుణీకృతం చేసే ఈ శుభదినం వజ్రాయుధం మైన మన ఓటు తో అభివృద్ధికి సహకరించే నాయకున్ని ఎన్నిక చేసే రోజు అని అన్నారు. అలసత్వం వద్దు.. మన ఓటు మనకు ముద్దు, నా ఓటు పవిత్రమైనదే కాదు.. మన సమాజాన్ని రక్షించేది కూడా అని అన్నారు. మీరు కూడా మీ ఓటు భవితను నిర్ధారించే అస్త్రంగా భావించండి, అన్ని పనులు చూసుకున్నాక ఓటు వేద్దాం.. అన్న అలసత్వం వీడి.. ఓటు వేశాకే మిగతావి చూసుకుందాం అని పోలింగ్ బూత్ వైపు సాగండి. మీ ఓటు తోనే ప్రజాస్వామ్యంను సుస్థిరం చేయండి అని అన్నారు.

# కడప సి ఎస్ ఐ పాఠశాలపోలింగ్ బూత్ లో ఓటు హక్కువినియోగించుకున్న జిల్లా ఎస్ .పి




కడప మే 13 (తరణం క్రైమ్ రిపోర్టర్) కడప సోమవారం కడప నగరం రైల్వే స్టేషన్ రోడ్ లోని సి.ఎస్.ఐ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్ లో తన అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

# ఓటు హక్కును వినియోగించుకున్న ఏ. ఎస్.దినేష్ కుమార్




ఒంగోలు మే 13( తరణం బ్యూరో) కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి .ఏ. ఎస్.దినేష్ కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంతపేటలోని ఎం.పి.డి.వో. కార్యాలయానికి ఎదురుగా ఉన్న ప్రభుత్వ బాలుర వికలాంగుల వసతి గృహంలో ఏర్పాటు చేసిన 157వ నెంబరు పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో 2183 పోలింగ్ కేంద్రాలలో 14వేల మందికి పైగా పోలింగ్ సిబ్బందిని విధులకు కేటాయించినట్లు తెలిపారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును అర్హులందరూ వినియోగించుకునేలా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలతో పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చారని కలెక్టర్ చెప్పారు. ఇదే పోలింగ్ కేంద్రంలో తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్న ఒక యువతితో కలిసి కలెక్టర్ సెల్ఫీ పాయింటులో ఫోటో దిగారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.